క్లుప్తంగా

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి



చీరలు పంపిణీ చేస్తున్న విజయ్‌భాస్కర్‌రెడ్డి

సైదాబాద్: విపత్కర సమయాల్లో సహా నిత్యం పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ఎనలేనివని మలక్‌పేట నియోజకవర్గ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, ఏపీఏయూ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మడిగెల విజయ్‌భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సైదాబాద్ డివిజన్ ఏపీఏయూ కాలనీ కమ్యూనిటీహాల్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

'బలగం' సినిమా ప్రదర్శన



సైదాబాద్: తెలంగాణ ఆచారాల నేపథ్యంలో చిత్రీకరించిన బలగం సినిమాను ప్రత్యేక తెరలు ఏర్పాటు చేసి గ్రామాల్లో బహిరంగంగా ప్రదర్శించటం ఇప్పటిదాకా అందరం విన్నాం. ఇప్పుడు అది నగరానికి కూడా పాకింది. సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి తమ వివాహ దినోత్సవం సందర్భంగా సైదాబాద్‌లో సినిమాను ప్రదర్శించారు. గురువారం రాత్రి సైదాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న హనుమాన్ మఠం ప్రాంగణంలో ప్రత్యేక డిజిటల్ స్క్రీన్ పెట్టి, 500 మంది వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సైదాబాద్ సహా పరిసర ప్రాంతవాసులు వచ్చి సినిమాను చూశారు.

మహనీయుల ఆశయ సాధనకు ఉద్యమించాలి



ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీనివాస్ తదితరులు

మలక్‌పేట: మహనీయుల ఆశయ సాధన కోసం వారు చూపిన బాటలో యువత ఉద్యమించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మూసారంబాగ్‌లో నిర్వహించిన మహనీయుల జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, కాన్షీరామ్, గౌతమ బుద్ధుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చదువుతోనే బడుగు బలహీన వర్గాలకు సమాజంలో గుర్తింపు వస్తుందని, బాగా చదువుకుని ఉన్నత స్థానాలు చేరుకోవాలని అన్నారు. అంతకు ముందు స్థానిక అంబేడ్కర్ విగ్రహం నుంచి దిల్‌సుఖ్‌నగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేష్‌కుమార్, గ్రేటర్ అధ్యక్షుడు నక్క వెంకట్, గ్యారా సతీష్, ఈర్ల ప్రసాద్, మంద రమేష్, వడ్డపల్లి రాకేష్, మేడి నాగరాజు, విజయ్, దినేష్, సతీష్, కొండరాజు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూత అందించడం అందరి బాధ్యత



దివ్యాంగులకు బస్‌పాసులు అందజేస్తున్న కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి

సైదాబాద్: దివ్యాంగులకు చేయూత అందించి సహాయ పడటం అందరి బాధ్యతగా గుర్తించాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సైదాబాద్ హనుమాన్ మఠం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో 52 మంది దివ్యాంగులకు ఆమె ఆర్టీసీ సిటీ, డిస్ట్రిక్ట్ బస్‌పాస్‌లు అందజేశారు. కార్పొరేటర్ తన సొంత నిధులతో ఆర్టీసీ నుంచి బస్ పాస్‌లు కొనుగోలు చేసి అందజేసింది. ఈపాస్‌లు సంవత్సర కాలం చెల్లుబాటు అవుతాయి. దివ్యాంగులు సిటీ బస్‌పాస్‌తో జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా, తెలంగాణ నుంచి నడిచే అన్ని సర్వీసుల బస్సుల్లో 50 శాతం రాయితీతో ప్రయాణించవచ్చని కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ అధికారులు తెలిపారు. అంధులు, మానసిక దివ్యాంగులతో పాటు మరో సంరక్షకుడికి కూడా 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు.



ఎల్‌బీనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



ఎల్‌బీనగర్‌లో ...బీజేపీ రంగారెడ్డి అర్బన్‌జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, నాగోలు కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్



బీఎన్‌రెడ్డి నగర్‌లో... కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



ఎల్‌బీనగర్‌లో.. కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

ఆదర్శనీయుడు అంబేడ్కర్

- వాడవాడలా బాబా సాహెబ్ జయంతి వేడుకలు
- రాజ్యాంగ నిర్మాతకు జనం ఘన నివాళి

మన్సూరాబాద్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల పరిధిలో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం అంబేడ్కర్ ఎంతో కృషి చేశారన్నారు. ఆయన అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు. నేటి యువత అంబేడ్కర్ చూపిన మార్గంలో పయనించి ఆయన ఆశయ సాధనకు పాటుపడాలన్నారు.

◆ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లో అట్టహాసంగా వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, చింతల అరుణాసురేందర్‌యాదవ్, బీఆర్‌ఎస్ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, బీఎస్పీ ఇన్‌చార్జి జక్కా యాదగిరి, వైఎస్సార్‌టీపీ ఇన్‌చార్జి మామిడి రాంచందర్, మాజీ కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్నగౌడ్, ముద్రబోయిన శ్రీనివాసరావు, వజీర్ ప్రకాష్‌గౌడ్, జిన్నారం విఠల్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు దళిత, యువజన, స్వచ్ఛంద సంస్థల నేతలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరై నివాళులర్పించారు. ఉత్సవాల కమిటీ నాయకులు ఆడాల రమేష్, కొంగరి నర్సింహారావు, గుండె కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ మలక్‌పేట జోన్ పరిధిలోని దిల్‌సుఖ్‌నగర్, ఆర్‌కేపురం, మలక్‌పేట, సైదాబాద్, మాదన్నపేట, చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ తదితర ప్రాంతాల్లో అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.



పూలమాలవేస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టుపాక ప్రభాకర్‌మాదిగ



ఐఎస్ సదన్‌లో... కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి



పూలమాలలు వేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్



సైదాబాద్‌లో పాల్గొన్న సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి



ఎల్‌బీనగర్‌లో.. షెడ్యూల్డ్ క్యాస్ట్స్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు బాలాజీ గైక్వాడ్



గడ్డిఅన్నారంలో... కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి



హయత్‌నగర్‌లో టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



హయత్‌నగర్ పెద్దమ్మ తల్లి చౌరస్తా వద్ద.. బీఆర్‌ఎస్ నాయకులు



డీఎస్ నగర్‌లో ... సామ స్వప్నాసుందర్‌రెడ్డి



వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, బీజేపీ నాయకులు



ఓల్డ్‌మలక్‌పేటలో .. బాబురాజు, రాజశేఖర్‌రెడ్డి



ఎన్టీఆర్‌నగర్‌లో బీఆర్‌ఎస్ ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ తదితరులు



ఎన్టీఆర్‌నగర్‌లో... ఆర్‌కేపురం కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి

కనుల పండువగా బ్రహ్మోత్సవాలు



స్వామివారిని దర్శించుకున్న కార్పొరేటర్

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డి డివిజన్ ఎస్‌కేడీ నగర్ కాలనీలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో శుక్రవారం ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరిగాయి. ఆలయ అర్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ద్వారతోరణ ధ్వజ కుంభారాధన, అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, నివేదన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జానకి రామారావు, శ్రీధర్‌రావు, రవి, పాపారావు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

మలక్‌పేట: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల క్యాంస విగ్రహం ఏర్పాటు చేయడంపై దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. మలక్‌పేట నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు దాసురావు ఆధ్వర్యంలో శుక్రవారం సంబురాలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ మలక్‌పేట ఇన్‌చార్జి ఆజమ్‌అలీ, మాజీ కార్పొరేటర్లు తీగల సునరితారెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెల్లూరి రఘునందన్‌రెడ్డిలతో కలిసి మూసారంబాగ్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అజీత్‌రెడ్డి, శశిధర్‌రావు, శ్రీధర్‌రావు, ధర్మేందర్, దేవదాసు, అభిషేకం, శ్రీధర్‌రెడ్డి, లలిత, పవన్, సుదర్శన్, నరేష్, మహేష్, తదితరులు ఉన్నారు.

కలియుగ అశోక చక్రవర్తి కేసీఆర్: ఉప్పల

నాగోలు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో మొక్కలు నాటుదాం అంటూ ట్విట్టర్ ద్వారా గ్రీన్ ఇండియా వ్యవస్థాపకుడు, రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నాగోలులోని తన నివాసంలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేడ్కర్ జయంతి సందర్భంగా హుస్సేన్ సాగర్ ఒడ్డున 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. అంబేడ్కర్ ప్రకృతిపై చూపిన శ్రద్ధ అద్భుతమని కొనియాడారు. తన సందర్శనకు వచ్చే వారు మొక్కలు నాటిన తర్వాతే తనను చూడాలని కోరుకున్న మహనీయుడన్నారు. కాగా, తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా కోట్లాది మొక్కలు నాటుతూ తెలంగాణను ఆకుపచ్చ తెలంగాణగా మారుస్తూ కలియుగ అశోక చక్రవర్తిగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని కొనియాడారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదామని అన్నారు.

ఇన్‌స్టో ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల హవా



సాక్షి, సిటీబ్యూరో: దేశవ్యాప్తంగా ఇన్‌స్టో సంస్థ నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో గడ్డిఅన్నారం శ్రీచైతన్య విద్యార్థులు మొదటి, ద్వితీయ, తృతీయ అవార్డులను అందుకున్నారు. ఈ పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థులు 76 గోల్డ్ మెడల్స్‌తో పాటు ఇతర విభాగాల్లో కలిపి మొత్తం 171 మంది బహుమతులను అందుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ సాయి గీత తెలిపారు. ఒలింపియాడ్‌లో బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఏజీఎం సతీష్ అభినందించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ డీన్ ప్రవీణ్, ఆర్‌ఐ రవీందర్ రెడ్డి, డీన్ నరేష్, అకడమిక్ కో–ఆర్డినేటర్లు రఘువంశీ, జితేందర్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



పరేడ్ నిర్వహిస్తున్న ఫైర్ ఆఫీసర్ ముస్తాఫా, సిబ్బంది

మలక్‌పేట: తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ వారోత్సవాలు శుక్రవారం మలక్‌పేట ఫైర్ స్టేషన్‌లో ప్రారంభించారు. ఫైర్ ఆఫీసర్ ఎండీ ముస్తాఫా ఫైర్ ఫ్లాగ్‌ను ఎగురవేశారు. స్మారక పరేడ్ నిర్వహించి 2022–23లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక అధికారులు ప్రవీణ్‌కుమార్ (ఢిల్లీ), వాసుదేవ్ సదాశివ్ (గోవా), నితిన్‌సింగ్ రానా (ఉత్తరాఖండ్)లకు నివాళులర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈనెల 24 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని, స్కూళ్లు, షాపింగ్ మాల్స్, ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తామని ఫైర్ ఆఫీసర్ ఎండీ ముస్తాఫా అన్నారు. కార్యక్రమంలో ఫైర్‌మెన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

వేల మంది ఆకలి తీర్చిన 'రైస్ ఏటీఎం'

మన్సూరాబాద్: కరోనా సమయంలో కాలినడకన సొంతూరి బాట పట్టిన వలస కూలీల ఆకలి తీర్చేందుకు రైస్ ఏటీఎం ఏర్పాటు చేసి నేటికి మూడేళ్లు పూర్తయిందని ఫౌండర్ దోసపాటి రాము, కో ఫౌండర్ యశస్విని జొన్నలగడ్డ అన్నారు. నాగోలు డివిజన్ రాక్‌హిల్స్ కాలనీలోని రైస్ ఏటీఎం వద్ద శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. 2020 ఏప్రిల్ 13న కరోనా సమయంలో ఏర్పాటు చేసిన రైస్ ఏటీఎం ద్వారా వేల మంది పేదలకు నిత్యావసర సరుకులు, బియ్యం ఉచితంగా అందజేసి వారి ఆకలి తీర్చామన్నారు. నేటికీ ప్రతిరోజూ బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తూనే ఉన్నామన్నారు. అంతేకాకుండా ప్రాజెక్టు ప్రిషాను ఏర్పాటు చేసి సుమారు రెండు వేలకు పైగా కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. త్వరలోనే సీపీఆర్‌పై లక్ష మందితో అవగాహన కార్యక్రమం చేపడతామని వారు వెల్లడించారు.



విలేకరులతో మాట్లాడుతున్న రాము,యశస్విని

'హ్యాండ్లూమ్' మేళాకు విశేష స్పందన



హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాలో కొనుగోలుదారుల సందడి

వనస్థలిపురం: వనస్థలిపురంలోని హుడా ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆలిండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాకు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మేళాలో ప్రదర్శిస్తున్న వస్త్రాలు, ఇతర ఉత్పత్తుల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. మేళాలో కొలువైన మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతా వర్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్, లెనిన్, కలంకారీ, బెంగాల్ కాటన్, లక్నో చికాన్, బనారస్ చీరలు, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజెస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ, జైపూర్ బెడ్‌షీట్స్, కొండపల్లి బొమ్మలు, గాజులు, చెప్పులు తదితర ఉత్పత్తులు తగ్గింపు ధరలకు లభిస్తాయని నిర్వాహకుడు అక్బర్ అలీ తెలిపారు. ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే ఉంటుందన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



పవన్‌పురి కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చంపాపేట: డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించటంతో పాటు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని పవన్‌పురి కాలనీలో రూ.39 లక్షల నిధులతో ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను ఆయన సర్కిల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో అవసరమైన చోట భూగర్భ డ్రైనేజీ విస్తరణ పనులు చేపట్టిన అనంతరమే సీసీ రోడ్డు పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు సహకరించాలి కానీ, కొందరు అడ్డుకోవాలని చూడటం సబబు కాదని అన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఈఈ కోటేశ్వరరావు, డీఈ రఫీక్, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు మేకల నర్సింహారెడ్డి, యాదయ్య, సందీప్, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, గజ్జల మధుసూదన్‌రెడ్డి, సుంకోజు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

పేదల నివాస స్థలాలను ఉచితంగా క్రమబద్ధీకరించాలి



భూపేశ్‌గుప్తాగర్‌కాలనీలో పర్యటిస్తున్న సామ రంగారెడ్డి

హస్తినాపురం: మురికివాడల్లోని పేదల నివాస స్థలాలను ప్రభుత్వం ఉచితంగా క్రమబద్ధీకరించే వరకు బీజేపీ వారి పక్షాన పోరాడుతుందని రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేశ్‌గుప్తా నగర్ కాలనీలో శుక్రవారం ఆయన పర్యటించి కాలనీలోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ, జీఓ నంబర్ 58,59లతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని, కాలనీలో ఎన్నో ఏళ్లుగా పేదలు నివాసముంటున్న ఈ ప్రాంతంలో భూములను 58 జీఓ ద్వారా 120 గజాల లోపు ఉన్న ప్లాట్లను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 530 ఇల్లు, 60 గజాల చొప్పున ఉన్న ప్లాట్లకు జీఓ 58 కింద దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పుడు జీఓ నంబర్ 59 కింద డబ్బులు చెల్లించాలని రెవెన్యూ అధికారులు నోటీసులివ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. పేదలకు ఉచితంగా 120 గజాల వరకు జీఓ 58 కింద క్రమబద్ధీకరించాలని, లేదంటే తాము పేదలకు ఉచితంగా క్రమబద్ధీకరించే వరకు పేదల పక్షాన పోరాటానికి వెనుకాడేది లేదని సామ రంగారెడ్డి హెచ్చరించారు. ఎరుకల మల్లేశ్‌గౌడ్, మాదగోని రాముగౌడ్, శంకర్, శ్రీకాంత్‌గౌడ్, మాధవరెడ్డి, సుధాకర్‌రెడ్డి , బాలాజీరావు, గౌతమ్, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, రామ్‌రాజ్ పాల్గొన్నారు.